నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 9, డిసెంబర్ 2024 పేజీలు: 04




## ప్రజాపాలన విజయోత్సవాలు

- స్టేషన్ ఘనపూర్‌లో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం
- నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే..
- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిది
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
- మనం సమిష్టిగా ఉందాం.. కాంగ్రెస్‌ని బలోపేతం చేసుకుందాం..
- అందరికీ అందుబాటులో ఉంటా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

2 లో..

# మామిడాల యశస్వినిరెడ్డి అను నేను..

## ఎమ్మెల్యేగా నేటికి ఏడాది..

- పాలకుర్తిలో అభివృద్ధికై యశస్విని రెడ్డి..
- పార్టీని బలోపేతనికై ఝాన్సీ రెడ్డి..
- ఏడాది పాలనలో పాలకుర్తిలో తనదైన ముద్ర వేసుకున్న అత్తా కోడలు
- ఝాన్సీ యశస్విని రెడ్డి పాలనను మెచ్చుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఎన్ని అవరోధాలు ఆటంకాలు వచ్చినా మొక్కవోని ధైర్యం వారి సొంతం..

పాలకుర్తి,
(నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 9:

### అవమానాలను.. ఆటుపోట్లను..

అవహేళనలను అధిగమిస్తూ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి నేటికి ఏడాది పూర్తయింది. కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు అందించి.. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. ఏడాది పాలనలోనూ తనదైన ముద్ర వేశారు. గతంలో ఇదే నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రాతినిధ్యం వహించిన ఈ నియోజకవర్గంలో తనకు ఎదురు లేదంటూ కొనసాగుతున్న తరుణంలో ఒక మహిళ పోటీ చేసి ఎదురులేని మనిషిని ఒడగొట్టి చరిత్రకు సాక్షిభూతంగా నిలిచింది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటికి రెప్పలా మిగతా 2లో..



# యశస్విని రెడ్డి అను నేను..

(మొదటిపేజీ తరువాయి..)

కాపాడుకుంటానని ప్రమాణం చేసి నేటికీ ఒక సంవత్సరం గడిచిన ఈ శుభ తరుణంలో ప్రజా పాలనలో కొనసాగుతున్న పరిపాలన కూడా సంవత్సరం ముగించుకున్న సందర్భంలో ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ మరికొన్ని మిగిలి ఉన్న సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రజలందరికీ అందిస్తానని ఆమె చెప్పే మాటలు నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక మహిళ కదా పరిపాలన ఏం చేస్తుందో అని ఎన్నో సవా లక్ష ప్రశ్నలకు సమాధానంగా ఎమ్మెల్యే చిన్న వయసులోనే పాలన పగ్గాలు చేపట్టి రాజకీయాల్లో తలలు పండిన రాజకీయ నాయకులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇప్పుడు చుక్కలు చూపిస్తుంది.

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విజయం అంత ఈజీగా రాలేదు..

ఏండ్ల తరబడి పాలకుర్తి నియోజకవర్గంలో పాతుకుపోయి నిరంకుశ పాలనతో కొనసాగిస్తున్న ప్రజలకు ఒక భరోసాను నింపింది. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి.. నిజాయితీ నిబద్ధతకు మారుపేరుగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే సద్గుణ సంపన్నురాలు ఝాన్సీ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీని పది సంవత్సరాల కాలంలో ఎంత అవాస పాలయిందో తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి ఎలాగైనా పార్టీని విజయ పథంలో నడపాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా అహర్నిశలు కృషి చేసిన ఝాన్సీ రెడ్డి తన టికెట్ ను కూడా త్యాగం చేసి తన కోడలైన యశస్విని రెడ్డికి అప్పజెప్పింది. అంటే త్యాగానికి ఆమె నిజాయితీకి నిబద్ధతకు లోబడి పని చేసిన ఆమె వ్యక్తిత్వం అక్షరాలలో రాయలేనిది. ఎంతో మంది నువ్వు ఎమ్మెల్యేకు అనర్హురాలువి అని అన్న మాటలకు బాధపడకుండా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తన భుజస్కంధాలపై వేసుకున్న ఝాన్సీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లో తన కోడలైన యశస్విని రెడ్డిని నిలబెట్టి మరీ గెలిపించి విజయాన్ని అందించేలా చేసిన ఘనత ఝాన్సీ రెడ్డికే దక్కుతుంది. అత్త ఝాన్సీ రెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని కూడా



వమ్ము చేయకుండా యశస్విని రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నేటికీ ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా ఆమె పరిపాలన చతురత పాలకుర్తి నియోజకవర్గం ప్రజల మన్ననలను అందుకునేలా చేసింది. పరిపాలన చేతకాదని అవహేళన చేసిన అమెరికా నుంచి వచ్చింది తనకేం తెలుసు అని ఆరోపణలు గుప్పించిన మనసులో ఏం పెట్టుకోకుండా తన పార్టీ వాళ్ళకే కాకుండా ప్రతిపక్ష పార్టీలో ఉన్న వారికి కూడా సమాన న్యాయం చేస్తూ నిజమైన ప్రజా నాయకురాలిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విషయంలో రాజీ పడకుండా రాజకీయ గురువులైన తన ఇంటి వారితో కలిసి ప్రజల మన్ననలను అందుకుంటుంది. యశస్విని రెడ్డి అను నేను అనే ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుంచి నేను ఒక సంవత్సర కాలం జరిగిపోయిన సమయాన్ని ఒకవైపు తిరగేసి చూస్తే ప్రజల కళ్లల్లో వెలుగులు, ఆమె ఆనందంగా చెప్పే మాటల్లో అక్షర సత్యం కనిపిస్తుంది. ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నారు. ఒక వైపు ఎమ్మెల్యేగా.. మరో వైపు కోడలిగా, తల్లిగా, భార్యగా, జీవితాన్ని కూడా విజయవంతంగా కోనసాగిస్తున్నారు. గడచిన ఒక సంవత్సరం ఎన్నో అనుభవాలను నేర్పింది అంటూ రానున్న నాలుగు సంవత్సరాలలో ప్రజలకు ఇంకా ఎంతో చేయాలి అని నా భుజాలపై చాలా బాధ్యత ఉందంటూ చెబుతున్న ఆమె మాటల్లో ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకం వొమ్ము కాకుండా చూసుకునేలా కార్యాచరణ చేపడుతోంది. ప్రజలకు కావలసిన మౌలిక అంశాలను అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించే విషయంలో ఎలాంటి రాజీ పడకుండా తన శక్తి మేరకు కృషి చేస్తానని నేటి ఫోకస్ న్యూస్ తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ముందు వరుసలో నిలబడుతుంది అని యశస్విని రెడ్డి చెప్పే మాటల్లో ఎంతో అనుభవం ఉన్న నాయకురాలిగా కనిపించినట్లు అనిపిస్తుందని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు

స్టేషన్ ఘనపూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)-డిసెంబర్ 8:

నాకున్న ఏకైక ఎజెండా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మడికొండలోని సత్య సాయి కాన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , నాయిని రాజేందర్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నన్ను ఎల్లప్పుడూ ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంత చెసిన, ఎం చేసిన తక్కువేనని తెలిపారు. ఈ గడిచిన సంవత్సర కాలంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే నియోజక వర్గ అభివృద్ధికి 750కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు.

- **ఈ ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గంలో నియోజకవర్గ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం.**
- **నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు 45కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మాణం.**
- **నియోజకవర్గ కేంద్రం రెవిన్యూ డివిజన్‌గా అప్‌గ్రేడ్ అయినప్పటికీ చాలా కార్యాలయాలకు స్వంత భవనాలు లేవని అందుకోసం 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం.**
- **నియోజకవర్గ రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించడానికి 148కోట్లతో ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం.**
- **నియోజకవర్గ కేంద్రంలో 30కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం.**
- **రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని కానీ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అదనంగా మరో 1500 కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని కోరగానే ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 5000 వేల ఇందిరమ్మ ఇల్లు హామీ ఇచ్చారని ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 250కోట్లతో 5000వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.**
- **ఈ ఏడాది కాలంలో నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి,ల ద్వారా లబ్ధిదారులకు 20కోట్ల ఆర్థిక సహాయం అందజేశాం.**
- **నియోజకవర్గంలో 10కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణం.**
- 15కోట్లతో ఘనపూర్ నుండి తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు పీ.ఆర్ రోడ్డు నిర్మాణం.

మొత్తం 745కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానని త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇంకా ఆర్ అండ్ బీ శాఖ నుండి 125కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ నుండి 120కోట్లు, చిల్పూర్, వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయల నిర్మాణానికి మంజూరు రావాల్సి ఉందని, వేలేరు, రఘునాథపల్లి మండలలో జూనియర్ కళాశాలలు రావాల్సి ఉందని వీటికి కూడా త్వరలోనే మంజూరు తీసుకువచ్చే బాధ్యత నాదని ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7నాటికి సంవత్సరం పూర్తి అవుతుందని, ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మూడు అద్భుత విజయాలు సాధించిందని తెలిపారు. కానీ ప్రతి పక్షాలు కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. అధికారం కోల్పోయమని బీఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీలు అసత్యా లు, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను సాక్ష్యాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అందులో మొదటిది వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే 66లక్షల 70వేల ఎకరాలలో వరి సాగు చేసి 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల దన్యాన్ని పండించినట్లు ఇది ఆల్ టైం రికార్డ్ అని వెల్లడించారు. కాళేశ్వరం నీళ్లు లేకుండానే ఇంత పెద్ద ఎత్తున వరి ధాన్యం పంట దిగుబడి సాధిం చామని ఇది కదా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజ యం. రెండవది ఒక ఏడాదిలోనే 25లక్షల 35వేల 964మంది రైతులకు 20వేల 617కోట్ల పంట రుణాలను మాఫీ





చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఇది నిజం కదా అని ప్రశ్నించారు. మూడవది ఒక సంవత్సరంలోనే 55వేల 143 ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. బిఆర్ఎస్ 10ఏళ్లలో విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి, భూ కబ్జాలకు పాల్పడి వేల కోట్ల ఆస్తులు సంపాదించారాని ఆరోపించారు. ఒక్క కల్వకుంట్ల కుటుంబంలోనే కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు, సంతోష్ రావులకు రాజకీయ పదవులు వచ్చాయని, రాజకీయంగా పదవులు వస్తే పరవాలేదు కానీ ఆ పదవులను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నారన్నారు. 2014కు ముందు మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులు ఎంత అనేది బయట్టే దమ్ముందా అని సవాల్ విసిరారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క పోలీస్ కేసు కూడా లేదని అన్నారు. కేటీఆర్ మాటి మాటికీ నేను జైలుకు వెళ్తా అంటున్నారని అవినీతికి పాల్పడక పోతే జైలుకు ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. మనందరం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలన ప్రజా పాలనను కాపాడుకోవాలని సూచించారు.

ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నా పుట్టినిల్లు. వరం గల్ అభివృద్ధికి సముచిత స్థానం కల్పిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అంతే పట్టుదలతో వరంగల్ ఎమ్మెల్యేలు అందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుంది. రెండేళ్లలో వరంగల్‌కు ఎయిర్పోర్ట్ దేవునూర్ గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కృషి చేస్తా. గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసింది. గత బిఆర్ ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధి కుంటుపడింది. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలి. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని కావ్య అన్నారు. వరంగల్ సమగ్ర అభివృద్ధికి 5వేల కోట్లు మంజూరు చేశారన్నారు. ఎన్నో ఏళ్ల కల రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు ఎయిర్ పోర్ట్, మెగా టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు అడుగులు పడ్డాయని గుర్తు చేశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్లే వరంగల్ అభివృద్ధి కుంటుపడిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు వరంగల్ అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన బాధ్యతగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వన్ని అనేకసార్లు సిఎం రేవంత్ రెడ్డి కలిసి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన వరంగల్ నగరాన్ని పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం ఎనిమిది ప్రాంతాలకే పరిమితం చేశారని విమర్శించారు. జిల్లాలో అనేక ప్రాంతాలతో పాటు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని దేవుని గుట్టలను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం టూరిజం హబ్‌గా చేసుకోబోతున్నామని తెలియజేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి వెళ్ళే రైల్వే బైపాస్ లైన్ కారణంగా అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రత్యమ్నయ ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో విద్యా రంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. కనీసం వైస్ ఛాన్సలర్ నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఇటీవల ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం అవడం జరిగిందని త్వరలోనే కాకతీయ యూనివర్సిటీ ప్రక్షలన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించిన స్టేషనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల వసతి గృహాల్లో విద్యార్థుల అవస్థలు

### -పురుగుల అన్నం, మురిగిపోయిన కూరగాయలతో భోజనం

### -జిల్లా ఇన్చార్జ్ శివప్రసాద్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గురుకుల వసతిగృహాల్లో విద్యార్థులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా ఇంచార్జ్ ఏర్పుల శివప్రసాద్ యాదవ్ అన్నారు. గురుకుల వసతి గృహాల్లో ఇటీవల చోటు చేసుకుంటున్న విషాహారం వల్ల విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చేరారు. ఈ ఉదంతాలను ఖండిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ గురుకుల కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ల నేతృత్వంలో ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లా ఇన్చార్జి ఏర్పుల శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుంచి 8వ తేదీ వరకు వివిధ గురుకుల



పాఠశాలను సందర్శించి విద్యార్థులతో వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆదివారం బిఆర్ఎస్ విద్యార్థి విభా గం జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరు ల సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను వెల్లడించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో వసతి గృహాలు తీవ్ర దుర్భేద్యంగా ఉన్నాయని విద్యార్థులు వసతు లు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపి ంచారు. దొడ్డు బియ్యం, పురుగుల అన్నం, మురిగిన కూరగాయలు, అపరిశుభ్ర బాత్రూంలు ఆర్ ఓ ప్లాంట్ లు లేని తాగునీటిని సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 రోజుల పాటు వివిధ వసతిగృహాలను సందర్శించి వారి సాధక బాధకాలను తెలుసుకొని రాష్ట్ర పార్టీకి నివేదిక ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ గౌడ్ ఎండి నవాజ్ షరీఫ్ అఖిలేందర్ మన్సూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# టి వి టి ఏ యూనియన్ ఆర్థిక సహాయం అందజేత...!!

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ) డిసెంబర్ 08**

సూర్యాపేట జిల్లా తిప్పర్తి మోడల్ స్కూల్ లో ఒకేషనల్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న, బానోత్ రమేష్ కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ టి వి టి ఏ నేతలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం వ్యక్తపరిచి, టీచర్స్ అందరి తరపున వసూలు చేసిన 30,000/- ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రఘు మోహన్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు, స్టేట్మీడియా అడ్వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్వాములు కఠిన ఉపవాస దీక్షలతో అయ్యప్ప స్వామిని పూజిస్తారు

### మతసామరస్యానికి ఉర్సు ప్రతీక .

### వివిధ ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న జంపన్న ప్రతాప్.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 08:**

భారతదేశంలోనీ అన్ని మతాల దేవుళ్లను వారి సంప్రదాయ ప్రకారం పూజలలో పాల్గొని, ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకుంటారని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు కార్యక్రమాలలో, జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బోయినపల్లి లోని మహబూబ్ సుభాని బాబా దర్గా, బాపూజీ నగర్ లో గాలి పల్లి శంకర్ శివరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో చింటూ స్వామి మహ పడిపూజ, చిన్నతోకట్టలోని శ్రీ కాంత్



నివాసంలో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో జంపన ప్రతాప్ పాల్గొన్నారు. దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న జంపన ప్రతాప్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వాములు కఠిన ఉపవాస దీక్షలు చేసి అయ్యప్ప స్వామి దర్శించుకుంటారని చెప్పారు. ఉర్సు ఉత్సవం మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్, రామారావు, దుర్గయ్య, శ్రీకాంత్, ముకేశ్ యాదవ్, సాయి శంకర్, మీనా భాస్కర్, రమణీయ, సత్యనారాయణ కుమార్, తిళ్ళు, షకీల్, జగన్, దత్తు, రాజేష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనువాదం నక్సలిజం కంటే ప్రమాదం

### బండి సంజయ్ మనువాదుల ఏజెంట్ : పిడమర్తి రవి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 08:**

తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల, దొరల గడీల నుండి సామాన్యులను విముక్తి చెందిచిన నక్సలిజంమే మంచిదని, నక్సలిజం కంటే మనువాదం చాలా ప్రామాధకరమని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... మనిషిని మనిషిగా చూడని మనువాదం అంతం చేయడమే తెలంగాణ ప్రాంత చైతన్యవంతుల లక్ష్యం అని, పిడమర్తి రవి అన్నారు.

తరతరాలు నుంచి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ లో మమ్మల్ని విద్యకు సంపదకు దూరం చేసింది మనువాదమే అని, తెలంగాణ ప్రాంతంలో మనువాదులను తరిమికొట్టి ఈ ప్రాంత అభివృద్ధి కోసం అంబేద్కర్ స్ఫూర్తితో నక్సలిజం విద్యకు సంపదకు సబండ వర్గాలను దగ్గర చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో మనువాదానికి చోటు లేదని ఇక్కడి ప్రజలు దానిని అంగీకరించరని పేర్కొన్నారు. బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులను, అర్బన్ నక్సలైట్లు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.





# ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

### రామకృష్ణ పాఠశాలలో ఆధార్ అప్డేట్ సెంటర్

### ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 08:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని రామకృష్ణ పాఠశాలలో ఆధార్ సెంటర్ ను, స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కార్పొరేటర్ ముద్ధం నరసింహ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ఆధార్ అప్డేట్, చేర్పులు మార్పులను సరి చేసుకోవడానికి మరోసారి డివిజన్ ప్రజలకు మరో అవకాశం వచ్చిందని తెలిపారు. నిర్వాకులు నదీమ్ మాట్లాడుతూ... ఆధార్ సెంటర్ అప్డేట్ డిసెంబర్ 6 నుండి 20 తారీకు వరకు ఉంటుందని ప్రజలందరూ అవసరమైన వారు అప్డేట్ చేయించుకోవచ్చని తెలిపారు. ఆదివారం ఆయుష్మాన్ భారత్ ద్వారా 25 అప్లికేషన్ చేయడం జరిగిన జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రి జంగయ్య, సయ్యద్ ఇజాజ్ భాయ్, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, నిర్వాకులు పాల్గొన్నారు.

# మక్తల్ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

### -బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ,కొడంగల్ ఇన్చార్జి తిరుపతి రెడ్డిలకు ఆహ్వానం

### -మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



మక్తల్ నియోజకవర్గంలో ఈనెల 15న శ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు జరపనున్నట్లు స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన కరపత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. ప్రతి ఏటా ఎంతో అంగరంగ వైభవంగా జరిపే బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది ముఖ్యమంత్రి తో పాటు దేవాదాయ శాఖ మంత్రి ఇతర ముఖ్యులను ఆహ్వానించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవి కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, శుభోదయ రాములు, ఆలయ ధర్మకర్త ప్రాణేయ చారి, నెరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

**అమృత్ పథకం నిధుల క్రింద 25.58 కోట్లు అభివృద్ధి పనుల శంకుస్థాపన**

**మహిళా సాధికారిక ఇందిరమ్మ క్యా%శీ%టీన్ ప్రారంభోత్సవం**

**అబ్బాయిపాలెం లో అంగన్వాడీ మోడల్ కేంద్రం ప్రారంభం,యూనిఫాంల పంపిణీ**

**25 ఎకరాలలో సుమారు 125 కోట్లతో వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయంకు శంకుస్థాపన**

**పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**

**బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ,మహిళా సాధికారిత,6 గ్యారంటీల అమలు చేస్తున్న ముఖ్యమంత్రి**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

మహబూబాద్ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు) డిసెంబర్ 08

ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, లతో కలిసి మరిపెడ మండలం కేంద్రంలో అమృత్ పథకం నిధుల క్రింద, అంచనా రూ. 25.58 కోట్లు, మహిళ సాధికారిక ఇందిరమ్మ



క్యాంటీన్ ప్రారంభోత్సవం, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా ఐదు లక్షలు, అబ్బాయపాలెం లో అంగన్వాడి మోడల్ కేంద్రం ప్రారంభం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం, కురవి మండలం కందికొండ లో సుమారు 125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ,రైతుబంధు, పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తూ సన్న రకాలకు 500 బోనస్ తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల లోపే రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి 5 లక్షల రుణం సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒకరికి సొంతింటి కలను సాకారం సహకారం చేస్తుందని అందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఐటీడీఏ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పేద కుటుంబంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ విద్యార్థుల కు కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధనలు అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగానే ఈరోజు కందికొండ గ్రామంలో సుమారు 125 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో పాఠశాలల సముదాయం నిర్మించడం జరుగుతుందని అన్నారు. సర్వ మతాలు, కులాలకు అతీతంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించదన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పనులు చేయడం జరుగుతుంది అన్నారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారిక, ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు భారం కాకుండా మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాల అమలు చేస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నూతన గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్నికలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 08



పెద్దవంగర మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామ చంద్రయ్య శర్మ అధ్యక్షతన ఈరోజు నూతన కమిటీ %దీ=ా%గ్రామ పార్టీ అధ్యక్షులు ఏకగ్రీయంగా ఎన్నుకోవడం జరిగింది నిమ్మల విజయ శ్రీనివాస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంపాక నారాయణ ఎన్నిక కావడం జరిగినది ఈ కార్యక్రమానికి పెద్ద వంగర మండల బిఆర్ఎస్పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ పెద్ద వంగర మండల బిఆర్ఎస్సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ కుమార్ మాజీ డైరెక్టర్ మనపురం రవి మండల బిఆర్ఎస్ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక బిక్షపతి మండల సీనియర్ నాయకులు గద్దల వెంకన్న మాజీ వార్డు నెంబర్ ధర్మారపు యాకయ్య పెద్ద వంగర మండల గ్రామ బిఆర్ఎస్నాయకులు సతీష్ జలగం మల్లేష్ ఎదునూరి లక్ష్మయ్య చిలుక వెంకటయ్య చెరుకు వెంకన్న చెరుకు ప్రవీణు సతీష్ పెద్ద వంగర మండల గ్రామ యూత్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-నిరంజన్ రెడ్డి విమర్శల్లో నిజాయితీ లేదు.**

**-రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు.**

**-వనపర్తి జిల్లాలో 136 కోట్లతో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)

తెలంగాణలో ప్రజాభివృద్ధి పాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పెద్దమందడి మండలంలోని బుగ్గ వాగు స్టేజి దగ్గర హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. వనపర్తి పట్టణానికి తాగునీటిని అందించేందుకు 1.76 కోట్ల వ్యయంతో 5 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 5, 18, 19, 20, 21 వార్డుల్లో 50 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఇందిరా కాలనీలో భూమి పూజ చేశారు. బుడగ జంగాల కాలనీలో 70 కోట్ల అంచనా వ్యయంతో అమృత్ 2.0 పథకం కింద నీటి సరఫరా అభివృద్ధి పనులకు భూమి పూజ, మెడికల్ కళాశాల పక్కన 4



కోట్లతో నూతనంగా నిర్మించిన మహిళ ఉద్యోగుల వసతి గృహం ప్రారంభోత్సవం చేశారు. అలాగే మెడికల్ కాలేజీ సమీపంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి, 1.10 కోట్ల వ్యయంతో గ్రంథాలయం పై అంతస్తు భవన నిర్మాణానికి అలాగే మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మెగా రెడ్డిలతో కలిసి జిల్లా గ్రంథాలయ భవనంలో విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమరవీరులు కలలుగన్న లక్ష్యాన్ని నీరు గార్చిందని అమరుల లక్ష్యాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. గతంలో ముఖ్యమంత్రిని కలవడం ప్రజా ప్రతినిధులకే అసాధ్యపడేదని ప్రస్తుత పాలనలో ఎవరైనా ముఖ్యమంత్రిని కలిసే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి పానగల్ వాసికి ఇవ్వడం పట్ల నిరంజన్ రెడ్డి అక్కసు వెళ్లగక్కడం సరైంది కాదని మండిపడ్డారు. వనపర్తి జిల్లా ఏర్పాటులో తన సహకారం ఉందని అప్పట్లో నిరంజన్ రెడ్డి తనను బ్రతిమిలాడడం వల్లే కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలను వనపర్తి జిల్లాలో కలిపేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు. నిరంజన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టారని తూర్పారబట్టారు. వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇక ముందు ఉండదని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని 65 సంవత్సరాలు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పాలించగా కేవలం 6వేల కోట్ల అప్పు మాత్రమే ఉండేది అన్నారు. అలాంటిది తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలించి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చేసి ప్రభుత్వ, విద్యుత్ సంస్థల్లో కలిపి 8 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ 6 గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి,ఆర్ అండ్ బి ఈఈ దేశ్యానాయక్, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మునిసిపల్ చైర్మన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 8



ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం 2వ వార్డు రసూల్ పురాలో, 200 యూనిట్స్ ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులతో కలిసి ప్రజాపాలన, వేడుకలను, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. స్థానిక మహిళతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను జరుపుతున్నారు. శ్రీ గణేష్ మాట్లాడుతూ... గత ముఖ్యమంత్రి ప్రజలకు అందుబాటులో ఉండేవాళ్లు కాదు అని, రేవంత్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటున్నారని, అలాగే గత ప్రభుత్వం కమీషన్ల కోసం 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ప్రస్తుత ప్రభుత్వంపై వడ్డీల భారం భారీగా పడుతుందని తెలిపారు.రేపటి నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో, భూ బదలాయింపు కింద ఇండ్ల పట్టాలు ఇప్పించుటకై, కంటోన్మెంట్ అభివృద్ధికి నిధులతో పాటు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, తదితర అంశాలపై చర్చిస్తానని తెలిపారు.